ప్రజాశక్తి

బుధవారం 4 జనవరి 2023   8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



జ్యోతి ప్రజ్వలన చేసి నాబార్డ్ క్రాఫ్ట్స్ మేళాను ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజిని

హస్తకళలకు ప్రోత్సాహం

నాబార్డ్ క్రాఫ్ట్స్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వివిధ హస్తకళలు, చేనేత వస్త్రాల కళాకారులతోపాటు గ్రామీణ మహిళల ఉత్పత్తులను ప్రదర్శించడానికి, వాటిని సరసమైన ధరలకు విక్రయించడానికి రాష్ట్రప్రభుత్వం, నాబార్డ్ ప్రోత్సాహం అందిస్తున్నాయని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. విజయవాడ పటమటలోని మేరి స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నాబార్డ్ ఆధర్వంలో ఈనెల 3 నుండి 12వ తేదీ వరకూ నిర్వహించే 5వ నాబార్డ్ క్రాఫ్ట్స్ మేళా–2023ను మంగళవారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. మేళాలో మొదటి కొనుగోలుగా హస్త కళాకారులు చెక్కతో తయారుచేసిన జాతీయ పతాకాన్ని మంత్రి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ హస్తకళలు, చేనేత, మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయం నిమిత్తం ఈ ఏర్పాటు చేసిన ఈ మేళాను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేళాలో 12 రాష్ట్రాల నుంచి కళాకారులు, చేతి వత్తిదారులు వచ్చి దాదాపు 60 నుంచి 70 వరకూ

(మిగతా 6లో)

కాగితాల్లోనే పర్యాటక ప్రాజెక్టులు


- అమలుకాని వాటర్ స్పోర్ట్స్ ప్రతిపాదనలు
- కొత్తగా 40 ఎకరాల్లో రెండు బీచ్‌ల అభివృద్ధికి సన్నాహాలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రతిపాదించిన ప్రాజెక్టులు కాగితాలకే పరిమితమవుతున్నాయి. రెండు బీచ్‌ల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు సంఖ్య అంతతమాత్రంగానే ఉంటోంది.

సముద్రతీర ప్రాంతం 88 కిలోమీటర్లకుపైగా కలిగి ఉన్న కృష్ణాజిల్లాలో బీచ్ పర్యాటకానికి అనుకూలమైన ప్రాంతాలు చాలానే ఉన్నాయి. మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి, కోడూరు సమీపంలోని హంసలదీవిలో బీచ్‌లున్నాయి. అయితే ఈ బీచ్‌లలో పర్యాటకులకు అవసరమైన కనీస మౌలిక వసతుల్లేవు. తాగునీరు, మరుగుదొడ్లు, స్నానం తర్వాత దుస్తులు మార్చుకునే గదులు, పర్యాటకులు ఉండేందుకు అవసరమైన రిసార్టుల్లేవు. దీనికితోడు అవనిగడ్డ – కోడూరు, మచిలీపట్నం – కోడూరు రహదారులు అధ్వానంగా ఉండడంతో బీచ్‌లకు వెళ్లేందుకు పర్యాటకులు ఆసక్తి చూపడంలేదు. ఈ నేపథ్యంలో పర్యాటకుల సంఖ్య కరోనా పూర్వపు స్థాయికి చేరుకోలేదు. కరోనాకు ముందు ప్రతి రోజూ సుమారు వెయ్యి

మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ (పాతది)





మంది వరకు పర్యాటకులు ఈ బీచ్‌లలో సందడి చేసేవారు. ప్రస్తుతం వారిలో సగం మంది కూడా రావడం లేదు.

కాగితాల్లోనే ప్రాజెక్టులు

ఈ బీచ్‌లను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది పర్యాటకులను ఆకర్షించడానికి ప్రభుత్వాలు గత కొన్నేళ్లుగా ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. కానీ ఆచరణలోనే అమలుకావడంలేదు. నాగాయలంక వద్ద కృష్ణానది పాయలో నిరంతరం నీరు నిల్వ ఉంటుంది. 2019 వరకు ఈ ప్రాంతంలో సంక్రాంతి పండుగకు పడవ పందేలా నిర్వహించారు. ఈనేపథ్యంలో మంగినపూడి, కోడూరు బీచ్‌లకు రూ.50 లక్షల చొప్పున వెచ్చించి రెండు బీచ్‌లలో కోటి రూపాయలతో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించారు. వాటర్ స్పోర్ట్స్‌కు నాగాయలంక ప్రత్యేకం. ఇక్కడ వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి పర్యాటకశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసినా అమలు చేయకపోవడంతో ఈ ప్రాజెక్టు మూలనపడింది. బీచ్‌లలో మౌలిక వసతుల కల్పించాల్సిన అవసరాన్ని కూడా జిల్లా అధికార యంత్రాంగం గుర్తించింది. అయితే ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల కాకపోవడంతో ఈ ప్రాజెక్టులన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి.

పిపిపిలో అభివృద్ధి ?

పర్యాటక రంగ అభివృద్ధికి సముద్ర తీర

(మిగతా 6లో)



సిఐటియు రాష్ట్ర మహాసభలో చర్చలు జరుపుతున్న ఎన్‌టిఆర్ జిల్లా ప్రతినిధులు

నిర్బంధాన్ని తిప్పికొడదాం

సిఐటియు రాష్ట్ర మహాసభలో ఎం.ఎ.గఫూర్

వార్త మెయిన్ పేజీలో



సిఐటియు రాష్ట్ర మహాసభలో చర్చలు జరుపుతున్న కృష్ణాజిల్లా ప్రతినిధులు

రంగుమారిన ధాన్యం కొనుగోలు

అధికారులకు మంత్రి జోగి రమేష్ ఆదేశం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ అధికారులను ఆదేశించారు. మచిలీపట్నంటోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సివిల్ సప్లయిస్, రెవెన్యూ అధికారులతో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం సేకరణలో కృష్ణాజిల్లా యంత్రాంగం విజయవంతమైందని

(మిగతా 6లో)



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

పింఛను కానుక పంపిణీ

- ఎన్‌టిఆర్ జిల్లాలో రూ.64.60 కోట్లు
- కృష్ణాజిల్లాలో రూ.65.61 కోట్లు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద ఎన్‌టిఆర్ జిల్లాలో 2,32,866 మంది పింఛనుదారులకు 64 కోట్ల 60 లక్షల 31 వేల 250 రూపాయలను అందజేశారు. అలాగే కృష్ణాజిల్లాలో రూ.65.61 కోట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్ర వరం నుండి మంగళవారం పెన్షన్ పెంపు వారోత్సవాలలో పాల్గొన్నారు. విజయవాడలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ ఎస్ డిల్లీరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ప్లానింగ్‌బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపశేషు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, డిప్యూటీ మేయర్లు బెలం దుర్గ, అవుతు శైలజారెడ్డి, యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ శకుంతల, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ తంటేపూడి కవితా థామస్

(మిగతా 6లో)



విజయవాడలో లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో మేయర్ భాగ్యలక్ష్మి, ఎంఎల్ఏ విష్ణు, డిప్యూటీ మేయర్లు దుర్గ, శైలజ

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-వీరులపాడు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం యూటీఎఫ్ వీర్లపాడు మండల శాఖ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి అరుంధతి యుటిఎఫ్ కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు హరిప్రసాద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌కేర్ యూనిట్‌కు రూ.4 లక్షలు అందజేత



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ముక్త్యాల గ్రామంలో గల కెసిపి సిమెంట్స్ వారి సహకారంతో కుష్ఠు, బోధ వ్యాధి గ్రస్తులకు కష్టమైజడ్ ఫుట్ వేర్ నిర్వహణ నిమిత్తం రూ.4 లక్షలు మంగళవారం కేసీపీ కార్యాలయంలో కేసీపీ సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ మధుసూదనరావు, హెచ్‌ఆర్ హెడ్ జి.ఎస్.శ్రీనివాస్ చెక్‌ను లెప్రా సొసైటీ స్టేట్ కో ఆర్డినేటర్ మామిడి రాధికకు అందచేశారు. ఈ సందర్భంగా రాధికా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కెసిపి సిమెంట్స్ వారి నుండి జిల్లా వ్యాప్తంగా కుష్ఠు , భోద వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు ఉచితంగా అందచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిపి సిఎస్ఆర్ ప్రతినిధి రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండల కేంద్రం మార్పుకు వ్యతిరేకంగా మంగళవారం దీక్ష కొనసాగింది. దీక్షను వట్టికొండ చంద్రమోహన్, వాసిరెడ్డి రాధాకృష్ణమూర్తి, వట్టికుంట రమేష్, వట్టికొండ పార్ధసారథిప్రారంభించారు. మండల మార్పును ఉపసంహరించుకున్నట్లు ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

ఎంఇఒకు సత్కారం




ప్రజాశక్తి-వీరులపాడు: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారి చిట్టిబాబును మంగళవారం ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు దుర్వినియోగం కాకుండా పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని చిట్టిబాబును కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యురాలు కీర్తి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: నున్నలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గున్నం సుబ్బులు (45) మృతిచెందారు. స్థానిక చిన్నకంచి దగ్గర గల కొండవాగుపై గల చప్టాపై ఈ ప్రమాదం జరిగింది. బాపట్ల జిల్లా గణపవరంకు చెందిన గున్నం మహాలక్ష్మిరావు కుమారులు నున్న మామిడి తోటలో కాపాలాదారులుగా పనిచేస్తున్నారు. భర్త కోసం మంగళవారం సాయంత్రం మంచినీటిని తీసుకోని మామిడి తోటలోకి వెళ్లే సమయంలో చిన్నకంచి వద్ద గల చప్టాపై ఈ ప్రమాదం జరిగింది. రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ విమల, ఎఎస్ఐ కోటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

1652 మందికి పింఛన్లు పంపిణీ



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మైలవరం నియోజకవర్గంలో 1652 మంది లబ్దిదారులకు నూతనంగా పింఛన్లు మంజూరు చేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎండిఒ కార్యాలయంలో కొత్త పింఛన్లను మంగళవారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ ప్రజలంతా మార్పును గమనించాలన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో గత ప్రభుత్వంలో దాదాపుగా 500 మందికి మాత్రమే ఇళ్లపట్టాలు ఇస్తే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 3600 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చామన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో 336 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు.



కొండపల్లిలో...




తిరువూరులో...




వన్‌టౌన్‌లో...

నేటి మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి-విజయవాడ: నేటి మహిళలకు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే ఆదర్శపాయంగా నిలుస్తారని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి అన్నారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకుని విజయవాడ గాంధీనగర్‌లోని లేపాక్షి ప్రధాన కార్యాలయంలో ఏపిహెచ్‌డిసి చైర్మన్ వి.విజయలక్ష్మి, ఎండి బాలసుబ్రమణ్యంతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బడుగు బలహీనవర్గాల బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించి తొలి మహిళా గురువు అయ్యారన్నారు. బాలికల చదువు కోసం విద్యాభివృద్ధి కోసం పలు హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి లక్ష్మినాథ్, మేనేజర్లు ఎస్.శ్రీధరచారి, యం.సురేష్, సిహెచ్‌ఎస్ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ స్త్రీ జనోదరణ కోసం కృషి చేసిన మహనీయురాలని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిసి ఇన్చార్జి రీసైనింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.శోభారాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** కమలా థియేటర్ సమీపంలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానీప్రసాద్, వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగుండ్ల కొండ, నాయకులు జంగాల వాసు తదితరులు పాల్గొన్నారు. టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేకా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకష్ణ, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల) పాఠశాల, వాగ్దేవి మహిళా జూనియర్ కాలేజి, బాయ్స్ హైస్కూల్, ఎస్ సి బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు కె.రాజు, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వాణి, వాగ్దేవి మహిళా కళాశాల కరస్పాండెంట్ సురేష్, బాయ్స్ హైస్కూల్ హెచ్‌ఎం మాధావిలత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు సంపర శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల, దళిత, గిరిజనుల చదువు కోసం అభ్యున్నతి కోసం అంటరానితనాన్ని రూపుమాపడం కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంఓల ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శైలజ, కళాశాల లెక్చరర్ శశి కుమార్, అజయ్‌కుమార్, రమేష్, ఎస్ఎఫ్ఐ ఎస్ఆర్ఆర్ కళాశాల నాయకులు మన్మధ, రాజ్‌కుమార్, ప్రణీత, సుష్మ, శిరీష పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి పట్టణ జనవిజ్ఞానవేదిక కమిటీ ఆధ్వర్యాన నాగార్జున జూనియర్ కళాశాలలో సభ నిర్వహించారు. ఈ సభకు కొండపల్లి మాజీ సర్పంచ్ వెనిగళ్ళ అమ్మాజీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఆర్.పద్మావతి, కొండపల్లి ఎస్‌బిఐ మేనేజర్ కె.విద్యా ప్రతిభ, డాక్టర్ జాకీర్‌హుస్సేన్ కళాశాల ప్రిన్సిపల్ యస్ మహాభాషా, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు పాల్గొని సావిత్రిబాయి పూలేకు నివాళులు తెలిపారు. కొండపల్లిలో సావిత్రిభాయి పూలేకు నివాళులర్పించారు. ఐద్వా, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రాంతి హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి యల్ పార్వతి, సభ్యులు బి రామసీత, బేబీ సరోజిని, లయన్స్ గవర్నర్ దేవినేని జోనికుమారి, లయన్స్ ప్రెసిడెంట్ కృష్ణకుమారి, ప్రజా వైద్యశాల డాక్టర్ విజయవాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిట్టినగర్ శ్రీ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ఎన్.వి.రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'బిసిల దిశ దశ" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజెఆర్ నారగోని, తిరుపతికి చెందిన వినుకొండ సుబ్రహ్మణ్యం, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగల్‌రావు యాదవ్, జాతీయ అధ్యక్షులు ఎన్.వి. రావు, నమ్మి అప్పారావు యాదవ్, బుల్లబ్బాయి, విశ్వబ్రాహ్మణ నాయకులు జవ్వాది కూర్మాచారి, బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బుద్ధా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక శ్రీ అక్షర కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నాయకులు మాధవ్, రాము తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల సునీత, కార్యదర్శి కనగాల రవికుమార్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళు లర్పించారు. **ప్రజాశక్తి-నందిగామ:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నందిగామ సంక్షేమ హాస్టల్లో సావిత్రిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపినాయక్, నాయకులు వెంకటేష్, హసేన్, గోపి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- తిరువూరు:** జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, మునకుళ్ల, గానుగపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో, టిడిపి కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



లేపాక్షి కార్యాలయంలో...



జగ్గయ్యపేటలో...

పింఛన్లపై తప్పుడు ప్రచారం : రక్షణనిధి

ప్రజాశక్తి-తిరువూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పెన్ష న్లు ఇస్తుంటే పెన్షన్లు తీసేస్తున్నారని ప్ర తిపక్షాలు తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆరోపించారు. తిరువూరు మండ ల పరిషత్, నగర పంచాయతీ కార్యాలయాల్లో జరిగిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఇరుకు రోడ్లపై మీటింగులు పెట్టి 8 మంది పేదల ప్రాణాలు బలిగొన్నారని అన్నారు. తిరువూరు మండలంలో 290, పట్టణంలో 104 మందికి మంజూరైన కొత్త పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ నాగేశ్వరరావు, ఎంపిపి గద్ద ల భారతి, జడ్పిటిసి వై.రామ చం ద్రారెడి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, నగర పంచాయతీ చైర్ పర్స న్ గత్తం కస్తూరి బాయి, ఎ ఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

ఆంధ్రప్రదేశ్ 4వ తరగతి ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో తిరువూరులోని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం జరిగాయి. అనంతరం హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ఎం.డి.రఫీ, సభ్యులు సాయిబాబా, రామచంద్రరావు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, ముష్టికుంట్ల, చింతలపాడు సొసైటీల అధ్యక్షులు బండి రవి, జి.నారాయణరావు పాల్గొన్నారు.



బంగారు కాసుల హారం బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు హైదరాబాద్‌కి చెందిన మేకల దేవేందర్‌రెడ్డి 90 గ్రాములు బరువు గల బంగారు కాసుల పేరును ఆలయ ఇఒ దర్భముళ్ల భ్రమరాంబని మంగళవారం కలిసి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం అందజేశారు. విజయవాడకు చెందిన నవీన్ జెటి రూ.1,01,116 నిత్యాన్నదాన నిమిత్తం చెక్కు రూపంలో విరాళంగా అందజేశారు.

51వ డివిజన్లో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 51వ డివిజన్, నెహ్రూ బొమ్మ సెంటర్‌లో టిడిపి డివిజన్ అధ్యక్షులు ఈది నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి వేపాడ యర్రా రెడ్డి, యూనిట్ ఇంచార్జీలు సారేపల్లి దుర్గారావు, బెవర శ్రీ రవికుమార్ నేతత్వంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, రాష్ట్ర నగరాల సాధికార సమితి అధ్యక్షుడు మరుపిళ్ళ తిరుమలేష్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ పాల్గొన్నారు.

నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పెన్షన్ దారులకు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కు తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలని మచిలీపట్నం తెదేపా నాయకులు డిమాండ్ చేశారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆడిట్ పేరుతో పేరుతో నోటీసులు ఇస్తూ పెన్షన్ లు తొలగించడానికి జగన్ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఇలియాస్ పాషా, పిప్పళ్ల కాంతారావు,మహిళ అధ్యక్షురాలు లంకిసెట్టి నీరజ, రాష్ట్ర సాధికార సుర్యబలిజ కన్వీనర్ రల్లకొట్టు రాము, కార్పొరేటర్లు సమత కీర్తి, దేవరపల్లి అనిత, అన్నం ఆనంద్, దిద్ద కుంట సుధాకర్, బీసీ సెల్ అధ్యక్షుడు గోకుల్ శివ, యువ నాయకులు లంకె హరికృష్ణ పాల్గొన్నారు.

నేడు దేవాంగ పండిత అర్చక ద్వితీయ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పెడన

దేవ బ్రాహ్మణ (దేవాంగ) పండిత అర్చక పురోహిత పరిషత్ ద్వితీయ సర్వసభ్య సమావేశం స్థానిక గూడూరు రోడ్డు బ్రహ్మపురంలోని దేవాంగ కళ్యాణ మండపంలో బుధవారం జరుగుతుందని పరిషత్ అధ్యక్షులు చల్ల రామారావు తెలిపారు ప్రధాన కార్యదర్శి దొంతంశెట్టి వీరబాబు కోశాధికారి పొట్ల మహదేవన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుపై సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక గుడ్లవల్లేరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యకక్షులు నత్తా ఉషా రాణి ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు, గుడివాడ, పెడన మండలాల్లో డ్వాక్రా సంఘాల ద్వారా వ్యాపారాలు నడుపుకుంటున్న ఫుడ్ ప్రాసెసింగ్ లబ్ధి దారులకు 34 మందికి సెర్ప్, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాల పై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని దానికి అవసరమైన సంబందించిన అన్ని రకాల తోడ్పాటులను వైఎస్సార్ క్రాంతి పథం ఆర్థిక, సాంకేతికతను సిబ్బంది అందిస్తారని తెలిపారు. సిబ్బంది అందించే తోడ్పాటును అంది పుచ్చుకొని బ్యాంక్‌ల నుండి సబ్సిడీ ద్వారా రుణాలు పొంది తద్వారా స్వయం సహాయక సంఘాల్లోని వారు వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించినారు. ఐ.బి డిపియం సుందర రావు, బ్యాంక్ లింకేజీ డిపిఎం కనకారావు , డి.పి.యం రాజ గోవింద్ , డి.ఆర్.పి హరికుమార్ , ఎపియం లు , సీసీ లు కుంచె వెంకటేశ్వర్లు, వీరమాచినేని లక్ష్మి, చోడవరపు నాగరత్నం, మండల సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

310 మందికి పింఛన్లు

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల వ్యాప్తంగా 310 కొత్త పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన పెన్షన్ దారులకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, కడవకొల్లు నరసింహారావు చేతుల మీదుగా పెన్షన్ అందించారు. ఈ కార్యక్రమంలో కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైని, కోడూరు మండలం ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిసె మాధవరావు, వైసీపీ రైతు విభాగ కార్యదర్శి కొండవీటి వీర వెంకట నారాయణరావు, వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్, ముద్దునేని చంద్రరావు, పలువురు ఎంపిటీసీలు, వార్డు మెంబర్లు ఇన్చార్జ్ ఎంపీడీవో నాగ రేవతి, పంచాయతీ కార్యదర్శి యలవర్తి సుబ్రమణ్యం వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

మళ్లీ విజయం మాదే : ఆళ్ల, మర్రి

ప్రజాశక్తి-పెడన

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ఘన విజయాన్ని సాధించి వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ అన్నారు. పెడన మార్కెట్ యార్డ్‌లోని కాన్ఫరెన్స్ హాలులో రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌లతో కలిసి మంత్రి జోగి రమేష్ మాట్లాడారు. అయోధ్య రామిరెడ్డి, రాజశేఖర్‌లు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన రోజు నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులం, మతం, ప్రాంతం చూడకుండా అన్ని తరగతుల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు నియోజకవర్గ పరిధిలోని కత్తివెన్ను బంటుమిల్లి పెడన గూడూరు మరియు పెడన పట్టణ పరిధిలోని ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ అనుబంధ విభాగాల భాద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మరోసారి ఆదరించండి : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అందరికీ మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆదరించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 8వ వార్డులో పర్యటించారు. ఎమ్మెల్యే 285 గృహాలను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అన్ని పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో శైలజ కుమారి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గో రుముచ్చు, ఉమా ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు , మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నలుకుర్తి రమేష్, కొడాలి దయానంద్, చింతలపూడి బాలు పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న రైతులు, కౌలురైతులు

ధాన్యాన్ని దగ్ధం చేసి రైతుల నిరసన

గుడివాడ : రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలనీ, కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు జమ చేయాలని ఎపి రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నందివాడ మండలంలోని జొన్నపాడు సెంటరులో రైతులు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ధాన్యాన్ని దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఎపి కౌలు రైతు సంఘం, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు పంచకర్ల రంగారావు, గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడారు. ఆర్‌బికే కేంద్రాల్లో రంగమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. గతంలో కొనుగోలు చేసిన ధాన్యానికి నేటి వరకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమన్నారు. అఫ్‌లైను విధానం ఏర్పాటు చేసి, పరికరాలతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ శ్రీహరి, నీలం మురళీకృష్ణారెడ్డి, వి.శివశంకర్, రైతులు గూడపాటి వెంకటేశ్వరరావు, బి.బాలంకి రెడ్డి, కె.వెంకటస్వామిరెడ్డి, బి.నాగేశ్వరరావు, ఎం.సీతారామయ్య, జి.మురళీ, ఎం.వేదవతి కౌలు రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయటమే లక్ష్యం : కొడాలి

గుడివాడ : ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు కలిసి పనిచేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నందివాడ గ్రామంలోని కొండపల్లి కన్వెన్షన్ ప్రాంగణంలో మండల వైసీపీ కమిటీ ఆధ్వర్యంలో నందివాడ, గుడివాడ రూరల్ మండలాల సచివాలయ సమన్వయకర్తలు, వాలెంటీర్లతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కొడాలి నాని, జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తలశీల నాగేశ్వరరావు, పరిశీలకుడు ఎస్ఎంఆర్ పెదబాబు పాల్గొని, ప్రభుత్వ ఆశయాలను సభ ద్వారా తెలియజేశారు. ప్రజానీకానికి మరింత మేలు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం సచివాలయ సమన్వయకర్తలు, గృహ సారథులను ఏర్పాటు చేసిందన్నారు.

కారు ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి-ఘంటసాల

కారు, బైక్ ను ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని జీలగలగండి కాలనీ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం చల్లపల్లికి చెందిన అబ్దుల్ ఫరీఫ్ ఉద్దీన్ (బుజ్జి), మార్గాని శివకోటేశ్వరరావులు మచిలీపట్నం నుంచి చల్లపల్లి వైపుకు బైక్ పై వస్తున్నారు. ఇదే క్రమంలో చల్లపల్లి వైపు నుంచి మచిలీపట్నం వైపుకు వేగంగా వెళ్తున్న కారు మండల పరిధిలోని జీలగలగండి కాలనీ శివారు దయ్యపు కాలువ వంతెన సమీపంలో షేక్ షరీఫ్ ఉద్దీన్ బైక్ ను ఢీకొని వారి వెనుక నుంచి వస్తున్న పెదకళ్లేపల్లి గ్రామానికి చెందిన దంపతులు ప్రయాణిస్తున్న బైక్ ను కూడా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షేక్ షరీఫ్ ఉద్దీన్ సంఘటనా ప్రాంతంలోనే పడిపోయి ప్రాణాలు విడువగా, మార్గాని శివకోటేశ్వరరావు పక్కనే ఉన్న బోదెలో పడిపోయి మృతి చెందాడు. వీరితోపాటు పెదకళ్లేపల్లి గ్రామానికి చెందిన దంపతులకు గాయాలు కాగా, 108 అంబులెన్స్ లో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికులు ఘంటసాల పోలీసులకు సమాచారం అందించటంతో వారు హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకుని కేసు నమోదుచేశారు.

ప్రజల నడ్డివిస్తున్న ప్రభుత్వం : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజలపై అన్ని రకాల భారాలు మోపుతూ ప్రజల నడ్డిని విరుస్తోందని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం గ్రామంలో టిడిపి పమిడిముక్కల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ ధరల నియంత్రణకు రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు. ఈకార్యక్రమంలో మోటూరు వెంకట సుబ్బయ్య, రాజులపాటి శ్రీనివాసరావు, జక్క శ్రీనివాసరావు, లింగమనేని రామారావు, పరుచూరి శ్రీనివాసరావు, సుబ్బారావు, పాములు తదితరులు పాల్గొన్నారు.

లోన్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఘంటసాల

లోన్ యాప్‌లపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ కోరారు. ఘంటసాల పోలీసు స్టేషన్ పరిధిలోని పెద్దగూడెం, అంబేద్కర్ నగర్ ప్రాంగణంలో సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత ప్రకటలు, లోన్ యాప్స్, దిశ యాప్, ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి, సీసీ కెమెరాలు ప్రాధాన్యత, డయల్ 100, తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విసి అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

వెస్టిన్ కాలేజీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ విద్యార్థులకు మంగళవారం కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ కె.బి. చంద్ర శేఖర్ అభినందనలు తెలిపారు. వివిధ దేశాల్లోని కాలేజీల్లో చదివిన 90 శాతం విద్యార్థులకు హోటల్, టూరిజం, ఏవియేషన్ రంగాల్లో ఉద్యోగాలు రావడం అభినదనీయమన్నారు.

ఆడపిల్లలను చదివించాలి

ప్రజాశక్తి - గుడివాడ

సావిత్రీ భాయ్ పూలే 192 వ జయంతిని సాహితీ స్రవంతి, ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక గర్ల్స్ హై స్కూల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరావు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మహిళలు బయటికి వెళ్లడమే నేరంగా ఉన్న కాలంలో ధైర్యంగా బయటకు వెళ్లి ఆడపిల్లలకు విద్యాభ్యాసం చేశారన్నారు. మహిళా సంఘం గుడివాడ ఉపాధ్యక్షురాలు బసవ అరుణ, సాహితీ స్రవంతి కన్వీనర్ ఎల్ సురేంద్ర మాట్లాడారు. ఎమ్మెస్సార్ పూజేశ్వరరావు, వి ఝాన్సీ, మహిళా సంఘం మండల కన్వీనర్ పి రజిని, సహాయ కార్యదర్శి శౌకటున్నిస, సభ్యులు మానవ హేమ, అవిర్ణ, వెంకటేశ్వరరావు , 15 మంది స్కూల్ టీచర్స్ పావని ప్రసన్న సాయి లీల శివ నాగేశ్వరి పద్మజ జ్యోతి ఉషారాణి పల్లవి నారాయణమ్మ పాల్గొన్నారు.

రైతు, కౌలురైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రైతు, కౌలురైతు సంఘాలు ముద్రించిన 2023 క్యాలండర్‌ను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మంగళవారం ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు,కౌలురైతు సంఘం నాయకులు పీ.రంగారావు,నాగేశ్వరరావు, వి.రామచంద్రరావు,ఎస్.నారాయణ రావు,ఎం.సురేష్ బాబు,బి వి శ్రీనివాసరావు,సి హెచ్ శ్రీహరి,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌బాష



రోడ్ల విస్తరణపై అధికారులను కలిసిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నియోజకవర్గంలోని పలు ఆర్అండ్‌బి రోడ్ల విస్తరణ, నిధుల మంజూరుపై ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు మంగళవారం చర్చించారు. విజయవాడ నగరంలోని రోడ్లు- భవనాలు శాఖ కార్యాలయంలో స్టేట్ హైవేస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీర్లు వేణుగోపాల్ రెడ్డి, మేజర్ డిస్టిక్ రోడ్స్ చీఫ్ ఇంజనీర్ నయాముల్లాలను ఆయన కలిసి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారుల మరమ్మతుల పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

'సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి'

ప్రజాశక్తి-మైలవరం: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఇండియన్ సర్వర్స్ సీఈవో శ్రీ సాయి సతీష్ అన్నారు. స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి, ఐటి, ఎఐ అండ్ డిఎస్ విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ సెక్యూరిటీ ఎతికల్ హాకింగ్‌లో రెండు రోజులు పాటు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ దాడుల గురించి విజ్ఞానం ఎంతో అవసరమని, ఈ దాడులను ఎదుర్కోవడంలో విద్యార్థులకు చైతన్యం అవసరమన్నారు. ప్రయోగాత్మక అంశాలపై దృష్టి పెడితే ఐటి రంగంలో అపార అవకాశాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.అప్పారావు, డీన్ అకాడమిక్స్ డాక్టర్. శ్రీనివాసరావు, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ డి.వీరయ్య, ఐటి విభాగాధిపతి డాక్టర్ బి.శ్రీనివాస్‌రావు, ఏఐ డీఎస్ విభాగాధిపతి డాక్టర్ ఓ.రమాదేవి పాల్గొన్నారు.

రూ.2.50 లక్షలతో వంటశాల ప్రారంభం



ప్రజాశక్తి-విజయవాడ రూరల్: నున్న హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు రూ.2.50 లక్షలతో మధ్యాన్న భోజన పథకానికి నిర్మించిన వంటశాలను మంగళవారం పాఠశాల హెచ్‌ఎం వజ్రాల భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నారెడ్ల సత్యనారాయణరెడ్డి, భీమవరపు ముత్తారెడ్డి పాల్గొన్నారు.

ఎంఎల్‌సికి సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌ను మంగళవారం ఎపి జర్నలిస్టుల సంక్షేమ యూనియన్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపి జర్నలిస్టుల సంక్షేమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెలది సుగుణ శేఖర్‌రావు, ఉపాధ్యక్షులు పఠాన్ మీరా హుస్సేన్ ఖాన్, న్యాయవాది కరీముల్లా, సీనియర్ జర్నలిస్టు సైదాఖాన్, వైసిపి నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, నందిగామ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, నందిగామ ఎఎంసి చైర్మన్ మస్తాన్, నందిగామ సొసైటీ అధ్యక్షులు పాములపాటి రమేష్, కర్రి రవీంద్ర బాబు, సూరా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



'సంక్రాంతి మహోత్సవాలను జయప్రదం చేయాలి'

ప్రజాశక్తి-విజయవాడరూరల్: రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవారి వార్షిక సంక్రాంతి జాతర మహోత్సవాలను జయప్రదం చేయాలని పలువురు కోరారు.మంగళవారం దేవస్థాన ఆవరణలో గ్రామ సభ జరిగింది. సర్పంచ్ వి. శ్రీదేవి, ఆలయ కమిటీ చైర్మన్ బోయిన భాను అధ్యక్షతన సభ జరిగింది.రెవెన్యూ. పోలీస్. హెల్త్, వివిధ శాఖల అధికారుల సూచనలు,సలహాలు ఇవ్వాలని కోరారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి లోకేశ్వరి మాట్లాడుతూ కోవిడ్ నిబంధన మేరకు అమ్మవారి సంక్రాంతి జాతర మహెూత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఏడాదిలాగే అమ్మవారు రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామాలలో గ్రామోత్సవం జరుగుతుందన్నారు. భక్తులు చివరి రోజు తెప్పోత్సవం జరిగే విధంగా సహకరించాలని కోరారు. జాతీయ రహదారిలో ట్రాఫిక్ సమస్య రాకుండా గ్రామస్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మతిమరుపునకు కారణాలపై కెఎల్‌యులో పరిశోధన

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: మానవుల పురోగతి పరిశోధనలపైనే ఆధారపడి ఉందని మరోసారి రుజువైంది. మానవులకు అతిపెద్ద సమస్యగా మారిన మతిమరుపుపై కెఎల్ విశ్వవిద్యాలయ అధ్యయన బందం చేపట్టిన పరిశోధనలో పలు ఆసక్తికర విషయాలను గుర్తించినట్లు విశ్వవిద్యాలయ ప్రొ చాన్సలర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయంలో బయోటెక్నాలజీ విభాగంలో అడ్వాన్స్ పరిశోధనపై అధ్యయనం చేస్తున్న డాక్టర్ చాంద్ బాషా పోస్ట్-డాక్టోరల్ రీసెర్చ్ ఫెలో (పిడిఎఫ్)గా పనిచేస్తున్నారు. ఈయన చేపట్టిన పరిశోధనలో మతిమరుపుకు సంభందించిన నూతన శాస్త్రీయ కోణాన్ని గుర్తించారు. జ్ఞాపకశక్తి కోల్పోవడం, సమయం, స్థలం, దిక్కుతోచని స్థితి, రోజువారి జీవితాన్ని గడపడానికి కష్టపడడం, మారిన బావోద్వేగాల శాతం, క్షీణిస్తున్న తీర్పు నైపుణ్యాలు, మారిన వ్యక్తిత్వ మార్పులు, భాషా సమస్య, విషయాలు తప్పుగా ఉంచడం, నైరూప్య ఆలోచనలో ఇబ్బంది మరియు చొరవ నైపుణ్యాల నష్టం వంటి పది రకాల లక్షణాలు కనిపించనప్పుడు మనిషి మతిమరుపు వ్యాధికి గురయ్యాడని గుర్తించవచ్చునన్నారు. వ్యాధిని గుర్తించడానికి ముందస్తు పరీక్షలు లేవన్నారు. వ్యాధికి కారణమయ్యే యంత్రాంగం ఇప్పటికీ స్పష్టంగా అర్థం కాలేదు, వ్యాధికి చికిత్స చేయడానికి తగిన మందులు కూడా లేకపోవడం ఆందోళన కలిగించే విషయని స్పష్టం చేశారు. డాక్టర్ షేక్ చాంద్ బాషాని జెఎడి జర్నల్‌కు అసోసియేటెడ్ ఎడిటర్‌గా ఆహ్వానించబడ్డారని తెలిపారు. కెఎల్ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య జానకీ రామయ్య, ప్రొ.చాన్సలర్ డాక్టర్ కె.ఎస్. జగన్నాథరావుల మార్గదర్శకత్వంలో డాక్టర్ చాంద్ బాషా ఈ పరిశోధనని చేసినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయం ఈ నిర్వహణ ఈ పరిశోధనకు మద్దతు ఇచ్చినట్లు స్పష్టం చేశారు.

దుర్గగుడి ఇన్‌స్టాగ్రామ్‌లో మూలవిరాట్ ఫొటోలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ సన్నిధిలో అపచారం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా గర్భగుడిలోని అమ్మవారి మూలవిరాట్ ఫొటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రత్యక్షం కావడంతో మంగళవారం తీవ్ర కలకలం సృష్టించింది. దీంతో దుర్గగుడి అధికారులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధమైన బెజవాడ దుర్గమ్మ అంతరాలయం వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటం చర్చనీయాంశమైంది. అమ్మవారి మూలవిరాట్‌ను ఎవరో వ్యక్తులు వీడియో తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులు పెట్టారు. కనకదుర్గ టెంపుల్ ఐడిలో ఈ దశ్యాలు కనిపించాయి. ఆలయ ఆవరణతో పాటు అంతరాలయంలోని అమ్మవారి వీడియోలు పోస్ట్ చేయడం సిబ్బంది సహకారంతోనే ఇదంతా జరిగివుండొచ్చనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అమ్మవారి వీడియోలు సోషల్ మీడియాలో పెట్టడంపై యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే సీసీటీవీ పుటేజీల ద్వారా వీడియోలు తీసింది ఎవరో గుర్తించారు. శాంతకుమారి అనే యాత్రికురాలు వీడియోలు చిత్రీకరించినట్లు గుర్తించామని ఆలయ ఈవో భ్రమరాంబ తెలిపారు. డిసెంబర్ 22న ఉదయం 9.52 గంటలకు చిత్రీకరించినట్లు గుర్తించామని వెల్లడించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించామని చెప్పారు. దుర్గగుడిలో ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి కూడా నోటీసులు జారీ చేసినట్టు భ్రమరాంబ పేర్కొన్నారు.



వృద్ధాశ్రమంలో నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంచికచర్లకు చెందిన ప్రముఖ వైద్యులు వేమా పెదపేరయ్య నాయుడు, శేషు కుమారి మనుమరాలు వేమా జీవన సాహితి పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక దేవినేని రమణ, ప్రణీతలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేమా నరేన్, నాగ వెంకట కృష్ణ, డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు, సభ్యులు కాలవ సీతారామాంజనేయులు, పెద్దినీడి కోటేశ్వరరావు, దేవిరెడ్డి చంద్రశేఖర్, మంగినేని ఏడుకొండలు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాదు ఆర్థిక సహాయంతో రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం స్పోర్ట్స్ కిట్లను మండల జడ్పీటీసీ పాలంకి విజయభాస్కర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అడిగిన వెంటనే రూ.25 వేల విలువైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అనంతరం విజయభాస్కర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వి.భాస్కర్‌రావు, సర్పంచ్ మల్లాది రాణి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, వైసిపి నాయకులు రామినేని వీరస్వామినాయుడు, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి సహాయకురాళ్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని జి గ్లోరీ తెలిపారు. జగ్గయ్యపేట 22 సెంటర్ బీసీ (ఏ), వత్సవాయి మండలం సింగవరం-2 బిసి (డి), జగ్గయ్యపేట మూడో వార్డు బిసి (ఎ), షేర్ మహమ్మద్‌పేట-7 బిసి (డి), భీమవరం-5 బిసి (బి), వత్సవాయి-3 ఎస్‌టి, గౌరవరం-2 బిసి (ఇ) పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు స్థానిక వివాహిత మహిళలై ఉండాలని, 1 జులై 2022 నాటికి 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాల్లోపు ఉండాలని, కనీస విద్యార్హత పదో తరగతి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: స్థానిక ఐదో వార్డు పరిధిలో వట్టెం సాంబశివరావు వీధిలో రూ. 6.50 లక్షల అంచాన వ్యయంతో సిసి



రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైసిపి నాయకులు సిలాంబ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాంట్రాక్టర్ భవానీశంకర్ పాల్గొన్నారు.



ప్రార్థనా మందిరం ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో వర్ల కంపెనీ వద్ద యేసు క్రీస్తు ప్రార్థన మందిరాన్ని హైదరాబాద్ ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ ఫాస్టర్ బి.జెర్మియా మంగళవారం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు అన్నదానం చేశారు. యేసు క్రీస్తు సంఘం నిర్వాహకులు శంకరరావు (జేమ్స్) పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు నున్న విద్యార్థులు

ప్రజాశక్తి-విజయవాడరూరల్: జాతీయ స్థాయిలో జరగనున్న సాఫ్ట్ బాల్ పోటీలకు నున్న జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం వజ్రాల భూపాల్‌రెడ్డి తెలిపారు. ఇటీవల వైయస్ఆర్ కడప జిల్లా చిన్న మండెంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అండర్-19 విభాగంలో నున్న జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులు లేళ్ల పూర్ణ శ్రీ, తురక దివ్య ప్రతిభ కనబర్చారని తెలిపారు. త్వరలో చండీఘర్‌లో జరుగనున్న జాతీయస్థాయి సాఫ్ట్ బాల్‌లో ఆంధ్రప్రదేశ్ తరపున ఆడనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్స్ ముత్యాల వెంకటేశ్వరరావు, విజయవర్మల, విద్యార్థినులను ను పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని



రవిప్రసాద్, ఆంగ్ల ఉపాధ్యాయులు మనోహర్‌కుమార్ అభినందించారు.

పెన్షన్లను పునరుద్ధరించాలని టిడిపి నిరసన

ప్రజాశక్తి-విజయవాడరూరల్

మండల వ్యాప్తంగా తొలగించిన పెన్షన్స్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ టిడిపి నాయకులు నున్నలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండు సుబ్రహ్మణ్యం రాజు, కలకోటి శ్రీనివాస్‌రెడ్డి, మాదు శివ రామ్‌ప్రసాద్, గంపా శ్రీనివాస్ యాదవ్, బోకినాల తిరుపతిరావు, కందుల లీలాకృష్ణ, మీరంపల్లి రాంబాబు, అంగజాల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

సావిత్రిబాయి పూలే 192వ జయంతి కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా మంగళవారం జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ఆమె చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కలెక్టరేట్ (కృష్ణా) : దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు,సమాజంలో కులతత్వం ,పురుషాధిక్యతపై 18 శతాబ్దంలోనే పోరాడిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని మాజీ ఎంపి, టిడిపి


గుడివాడలో


చల్లపల్లిలో

రాష్ట్ర నాయకుడు కొనకళ్ల నారాయణరావు గుర్తుచేశారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, పార్టీ అధ్యక్ష కార్యదుర్శులు ఇలియాస్ పాషా, పిప్పళ్ల కాంతారావు, మహిళ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, రాష్ట్ర సాధికార సుర్యబలిజ కన్వీనర్ రల్లకొట్టు రాము, కార్పొరేటర్లు సమత కీర్తి, దేవరపల్లి అనిత, అన్నం ఆనంద్, దిద్ద కుంట సుధాకర్, బీసీ సెల్ అధ్యక్షుడు గోకుల్ శివ, యువ నాయకులు లంకె హరికష్ణ లు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** సాహితీ ప్రవంతి, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో అంగలూరు గర్ల్స్ హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత చిత్ర పటానికి స్కూల్ ఇంచార్జి హెచ్ఎం పి.రాజ్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సాహితీ ప్రవంతి సభ్యులు ఏలిమెంటరీ స్కూల్ హెచ్ ఎం గంటా సాధు శుభాకర్, కౌలురైతుసంఘం జిల్లా నాయకులు



ఉయ్యూరులో



బి.వి.శ్రీనివాసరావు మాట్లాడారు. స్కూల్ మాథ్స్ అసిస్టెంట్ బి.త్రిపుర సుందరీ దేవి, ఫిజిక్స్ అసిస్టెంట్ వి.మంజుల కౌలు రైతు సంగం మండల గౌరవాధ్యక్షులు మామిడి బాబూరావు, మండల ఉపాధ్యక్షులు చిలుముల కష్ణ, సభ్యులు ఎమ్.హితేష్ తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** స్థానిక నాగళ్ల రాజేశ్వరమ్మ జానకిరామయ్య విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. డివైఎఫ్ఐ కృష్ణాజిల్లా కన్వీనర్ బాజీ బాబు తెల్లకుల, కెవిపిఎస్ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి నిమ్మాది ప్రశాంతి మాట్లాడారు. **గన్నవరం :** దావాజిగుడెం బి సి కాలేజీ బాలికల హాస్టల్‌లో బుద్దవరం గ్రామ సర్పంచ్ బడుగు భాలమ్మ అధ్యక్షతన జరిగింది. విశ్రాంత ఉపాధ్యాయునిలు డి.లలిత కుమారి, కృపామణి దంపతులను ఘనంగా సత్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు డి.భాస్కరరావు,మట్టా రజాకర్ రావు, ఉపాధ్యాయులు ఆర్.విజయ్ కుమార్, అరుణ కుమారి,అంగన్ వాడీ కార్యకర్త పద్మతదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐక్యూఏసి మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి అధ్యక్షతన వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, మహిళా సాధికారిక విభాగం అధిపతి డాక్టర్ కె.వి



అవనిగడ్డలో

శాంతకుమారి మాట్లాడారు. కె.సుజాత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక షాగులబ్ చంద్ ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి బి.వెంకటరమణ, తెలుగు భాషా వికాస పరిషత్ సమన్వయ కర్త డిఆర్‌బి ప్రసాద్, సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. పాఠకులు శ్రీనివాస్, నాగరాజు, రవితేజ, భాను, రామకృష్ణ, మాధిరి, సుసన్న, సిబ్బంది ప్రవళిక, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మృత్యువులోనూ వీడని బంధం

ప్రజాశక్తి-చల్లపల్లి

మోపిదేవి మండలం పెదప్రోలు పంచాయతీ చెందిన కొక్కిలిగడ్డ రాముడు, కాంతమ్మ దంపతులు. రాముడు(70) అనారోగ్యంతో మంగళవారం స్వగృహంలో మృతి చెందడంతో బంధువులు అంత్యక్రియలకు సిద్ధం చేశారు. భర్త మరణాన్ని జీర్ణించుకో లేకపోయిన ఆయన భార్య కాంతమ్మ గంటలు వ్యవధిలో మరణించింది. రాముడు దంపతుల మరణ వార్త విన్న గ్రామస్తులు అవాక్కయ్యారు. భర్త మృతిని తట్టుకోలేక భార్య మరణించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. రాముడు దంపతులకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఒకేరోజు మరణించడంతో దళితవాడలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పోలిమట్ల ఏసుబాబు, వైసీపీ నాయకులు మోటుపల్లి రెడ్డమ్మ, జె.రామ్మోహన్, స్థానిక నాయకులు దంపతుల భౌతికకాయాలను సందర్శించి నివాళు లర్పించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జగనన్న స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా అన్ని సబ్జెక్టులకు సంబంధించిన


స్టడీ మెటీరియల్‌ను పంపిణీచేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు ఎఇ రాణి

మెటీరియల్‌ను గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు ఎ.ఎలిజిబెత్ రాణి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు ఎం.వి.సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఎలిజిబెత్‌రాణి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో శ్రద్ధగా చదివి పాఠశాలకు మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలను పట్టించుకోని ప్రభుత్వం : కాగిత

ప్రజాశక్తి-బంటుమిల్లి


రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పేదల గురించి ఏమాత్రం పట్టించుకోవటం లేదని టీడీపీ పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాగిత కష్ణప్రసాద్ విమర్శించారు. బంటుమిల్లి మండలం చినతుమ్మిడి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవన విధానం పూర్తిగా దుర్భరంగా తయారయ్యిదన్నారు. నిత్యావసర వస్తువుల సరుకులు ధరలు నానాటికీ అమాంతంగా పెరిగిపోతున్నాయన్నారు. ఇంటిపన్నులు, కరెంట్ ఛార్జీలు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బొల్లా వెంకన్న,గ్రామ సర్పంచ్ ఓరుగంటి, వై వి చలం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, బడుగు వెంకటేశ్వరరావు, మైనార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి ఎండీ నజీర్,భూపతి రమేష్, ఐటీడిపి నాని, సుధాకర్, మధు, శేషగిరరావు, బాలాజీ,బొల్ల హరిబాబు, అల్లంసెట్టి నాంచారయ్య, పిల్లి రవిబాబు, బొల్లా శ్రీను, బి.వెంకటేశ్వరరావు, కన్నబాబు, మూరాల ఫణి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...


కాగిత కృష్ణప్రసాద్

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరులోని ఆర్యవైశ్య ప్రార్ధన మందిరంలో సోమవారం రాత్రి వాసవి క్లబ్ దివిసీమ కోడూరు కపుల్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ కొత్త ముక్తేశ్వరరావు సంస్థాగత వివరాలు వెల్లడించారు. వాసవి క్లబ్స్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ జిల్లా గవర్నర్ మాజేటి రామచంద్రరావు (రాజ), వాసవి క్లబ్స్ దివిసీమ కోడూరు కపుల్స్ నూతన కార్యవర్గం అధ్యక్షులు దేశ మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి, అరవపల్లి శివరామకష్ణ ప్రసాద్, కోశాధికారి కోడూరు వెంకట సత్యనారాయణ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వాసవి క్లబ్ దివిసీమ కోడూరు కపుల్స్ తరపున అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం వాసవి క్లబ్స్ కోడూరు తరపున అతిథుల చేతుల మీదుగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులు బూరగడ్డ హరినాథబాబు, ఇంటర్నేషనల్ పోగ్రాం కోఆర్డినేటర్ మద్దాళి ప్రసాద్, ఆత్మీయ అతిథి అన్నం శ్రీనివాసరావు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న ప్రతినిధులు

ఫస్ట్ ఎయిడ్ బాక్సుల బహూకరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులకు రేపల్లెకు చెందిన నాగార్జున నర్సింగ్ హోమ్ వారు అన్ని బస్సులకు మందులతో కూడిన బాక్సులను అందజేశారు. మంగళవారం డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో నాగర్జున నర్సింగ్ హోం డాక్టర్ వల్లభనేని కృష్ణ చైతన్య వారి తండ్రి వల్లభనేని బసవయ్య చౌదరి విచ్చేసి ఫస్ట్ ఎయిడ్ మందుల కిట్టును డిపో మేనేజర్ కె.హనుమంతరావుకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు, సిబ్బంది సౌకర్యార్థం నాగార్జున నర్సింగ్ హోం వారు మందులను అన్ని బస్సులకు అందజేయడం ఎంతో సంతోషకరమని ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమం చేయడం ప్రశంసనీయమని తెలిపారు. ఖాదర్ వలీ, నగరం కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణలను డిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సిహెచ్ శ్రీలక్ష్మి, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీధర్, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


బాక్సులు అందజేస్తున్న ఆసుపత్రి ప్రతినిధులు

ప్రభుత్వం దృష్టికి చెత్త డంపింగ్ సమస్య : సర్పంచ్

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం పంచాయతీలో చెత్త డంపింగ్ సమస్యను ఎమ్మెల్యే వంశీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సర్పంచి నిడమర్తి సౌజన్య తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో గ్రామ పెద్దలు నర్రా సీతారామారావు, జాస్తి తాతారావు, కృష్ణ కిషోర్ మాట్లాడుతూ గన్నవరం చెత్తను గొల్లనపల్లిలో వేయడానికి ఆ గ్రామస్తులు అంగీకరించడం లేదని, గన్నవరం వెటర్నరీ కళాశాలలో ఖాళీగా ఉన్న రెండు ఎకరాల భూమిని తీసుకుని దాన్లో చెత్త డంపింగ్ యార్డ్ పెట్టుకోవాలని సూచించారు. ఈ భూమి కేటాయింపుకు ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. ఆగిరిపల్లి రోడ్డులో చెత్త వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సర్పంచి సౌజన్య మాట్లాడుతూ పెద్దలు చెప్పినవన్నీ వాస్తవాన్ని చెత్త డంపింగ్ యార్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తేగాని పరిష్కారమయ్యే పరిస్థితి లేదన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీ వంటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాపూజీ పాల్గొన్నారు.

ఇందుపల్లిలో గ్రామసభ

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉంగుటూరు మండలంలోని ఇందుపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సభ జరిగింది. సర్పంచ్ బండి వెంకట లక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ శేషగిరిరావు మాట్లాడారు. ఉప సర్పంచ్ వీర్ల వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు కురాకుల వెంకట్రామయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఎన్ .ప్రసాద్, అంగన్వాడీ కార్యకర్తలు, వి ఓ ఏ లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు

గృహ నిర్మాణ సాయాన్ని రూ.6 లక్షలకు పెంచాలి



జగనన్న గృహాలను పరిశీలిస్తున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, జిల్లా నాయకులు శీలం నారాయణరావు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొవ్వ మండలం నిడుమోలులోని జగనన్న కాలనీని మంగళవారం సిపిఎం బృందం సందర్శించింది. లబ్ధిదారులను అడిగి కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కాలనీలో మొత్తం 140 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. 10 గృహాలు మాత్రమే స్లాబ్ దశకు చేరుకున్నాయని, మరో 10 గృహాలు మధ్యస్థ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. గృహ నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిపోవడంలో పేద లబ్ధిదారులు గృహాలను నిర్మించుకోలేకపోతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ సాయాన్ని రూ.1.80 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. 1.40 ఎకరాలు పల్లపు భూములు కొనుగోలు చేసి 70 మంది లబ్ధిదారులకు కేటాయించారని, ఈ స్థలాన్ని గృహ నిర్మాణాలు చేసుకోవడానికి అనుగుణంగా మెరక చేయాలని అన్నారు. గృహాల నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ తరలింపుకు రోడ్లు, వాటర్ క్యూరింగ్ చేసుకునేందుకు వాటర్, మోటర్లు ఏర్పాటుకు విద్యుత్ సౌకర్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కల్పించాలన్నారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, మండల కమిటీ సభ్యులు మద్దుల బసవరావు, నిడుమోలు గ్రామ నాయకులు ఉప్పులపు వెంకటాద్రి, కొనకళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో

యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు

మట్టి మాఫియాతో అటవీ సిబ్బంది కుమ్మక్కు?

కరుగుతున్న కొండలు !

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండలంలోని నున్న అటవీ ప్రాంతంలో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. అటవీ సిబ్బంది కనుసన్నల్లో మట్టి మాఫియా తవ్వకాలు జరుపుతోంది. కొండ దిగువన మెరక ప్రాంతాన్ని కొంతమంది పేదలు సాగు చేస్తూ జీవనం చేస్తున్నారు. వనసంరక్షణ సమితి పేరుతో పలువురు పేదలు సాగు చేసుకుంటున్న ప్రాంతంలో అటవీ సిబ్బంది సహకారంతో కొండలు పొడవునా కొందరు అక్రమ తవ్వకాలు జరుపుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నున్న లో ఆర్ఎస్ నంబర్ 1/1 లో 2000 ఎకరాల అటవీ భూమి ఉంది. దాని దిగువన దాదాపు 400 ఎకరాల భూమిని కొంతమంది సాగుచేసుకుంటున్నారు. వారిని భయపెట్టి తవ్వకాలు చేస్తున్నట్లు సమాచారం. మాట వినని పక్షంలో కేసులు పెట్టిస్తున్నారని తెలిసింది. నున్న, పాతపాడు, కుందావారి కండ్రిక, నైనవరం తదితర ప్రాంతాల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు. ట్రక్కుకు రూ.వెయ్యి నుంచి రూ.1500 వసూలు చేస్తున్నారు. లారీల్లోనూ మట్టిని తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టీపట్టనట్లు వ్యవరిస్తున్నారు.

దీనివల్ల స్థానికులకు, పశువులకు ప్రమాదం పొంచి ఉందనే భయాందోళనలు వ్యక్త మవుతున్నాయి. ఎవరికి వారు రేయింబవళ్లు తవ్వేస్తూ అమ్ముకుంటున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదు. దీంతో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు స్థలాలను మెరకచేసుకుందామంటే, మట్టి దొరకని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పోలవరం కాల్వ కట్ట మట్టి మొత్తం తవ్వేయడంతో స్థలాల మెరకకు డిమాండ్ పెరుగుతోంది. దీనిని ఆసరా చేసుకుని ట్రాక్కుకు రూ. వెయ్యి నుంచి రూ.1,500 వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మట్టి మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఉంది. అంతేగాక అటవీ భూములను సాగుచేసుకుంటున్న తమకు రక్షణ కల్పించాలని పేదలు విజ్ఞప్తి చేస్తున్నారు.



భార్యాభర్తలను కొట్టిన కానిస్టేబుల్

ప్రజాశక్తి-నందిగామ : ఓ భార్యాభర్తల పట్ల నందిగామ పోలీసులు ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. కృష్ణాజిల్లా కంకిపాడు మండలం నవాపేట గ్రామానికి చెందిన వేముల నలగొండయ్య, ఆయన భార్య కుటుంబ సభ్యుల సమస్యలపై ఈనెల 1వ తేదీన నందిగామ వచ్చారు. నందిగామకు చెందిన హెడ్ కానిస్టేబుల్ గోపాల్ జీపులో వచ్చి వారిని ఇష్టమొచ్చినట్టు దుర్భాషలాడి లాఠీతో బాదాడు. వారు తీవ్రంగా గాయపడి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్‌కు, డిసిపికి ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సదరు కానిస్టేబుల్‌ను నందిగామ సిఐ విచారణ చేస్తున్నారు. నల్గొండయ్య కుమారుడు వెంకప్పయ్య ఫిర్యాదు మేరకు నందిగామ పోలీసులు విచారణ చేస్తున్నారు.

విద్యతోనే మహిళల్లో చైతన్యం

ఎంఎల్‌సి మురుగుడు హనుమంతరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పేర్కొన్నారు. విద్య ద్వారనే మహిళల్లో చైతన్యం వస్తుందని అన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతిని మంగళగిరిలోని బిసి వెల్ఫేర్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగుడు హనుమంతరావు రాష్ట్ర బిసి వెల్ఫేర్ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు, సిఐడి ఎస్‌పి కెజిబి సరిత తదితరులతో కలిసి పూలే దంపతులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో మహిళలకు సముచిత స్థానం వుండాలనే లక్ష్యంతో దేశంలోనే మొదటిసారి బాలికలకు విద్యను అందించేందుకు సావిత్రిబాయి పూనుకున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. మహిళలకు విద్యతోనే చైతన్యంతో పాటు గౌరవం దక్కుతుందన్న సంకల్పంతో సావిత్రిబాయి పూలే టీచర్‌గా మారి పాఠశాలలు ఏర్పాటు చేశారని అన్నారు. మహిళలకు నిజమైన సాదికారిత విద్యద్వారానే అందుతుందని ఆమె నమ్మారని అన్నారు. పూలే దంపతుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్‌కె సుభాన్‌బి, రాష్ట్ర బిసి వెల్ఫేర్ నాయకులు కొల్లి జగన్మోహన్‌రావు, ఆర్ నాగేశ్వరి, జెఎన్‌టియు డైరక్టర్ కోదాటి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

రంగుమారిన ధాన్యం కొనుగోలు

అన్నారు. గతేడాది ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ, పౌర సరఫరాల యంత్రాంగం బాధ్యతగా ఈ ఏడాది ప్రత్యేక శ్రద్ధతో ధాన్యం కొనుగోలును 95 శాతం విజయవంతంగా నిర్వహించిందన్నారు. డిసెంబర్ 22 వరకు రైతులకు చెల్లింపులు క్లియర్ చేశామన్నారు. క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలనే ఉద్దేశంతో చిన్న సమస్యలను గోబెల్ మాదిరిగా కొందరు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలు ప్రస్తావించిన సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం క్వింటా రూ.2,060 మద్దతు ధర ఇస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష మాట్లాడుతూ ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచాలని లేదా స్థానికంగానైనా ఏర్పాటు చేసుకోవాలని తహశీల్దార్లకు సూచించారు. రంగుమారిన, పాడైన ధాన్యం కొనుగోలుకు జారీ చేసిన నిబంధలన ప్రకారం కొనుగోలు ప్రారంభించాలని అన్నారు. రంగుమారిన ధాన్యం మరో లక్ష టన్నుల వరకు ఉండొచ్చన్నారు. ఇప్పటివరకు జిల్లాలో రూ.436,72 కోట్ల విలువైన 2,13,944 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు రూ.300 కోట్ల వరకు చెల్లించి డిసెంబర్ 22 వరకు క్లియర్ చేశామన్నారు. బందరు శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ మాండూస్ తుపానుకు రంగుమారిన, దెబ్బతిన్న ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పామర్రు శాసన సభ్యులు కైలే అనీల్ కుమార్ మాట్లాడుతూ ధాన్యానికి మద్దతు ధర కల్పించి చివరి గింజ వరకు కొనాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలన్నారు. రైతులను మిల్లుల వద్దకు రమ్మంటున్నారని, ధాన్యం రవాణాకు సకాలంలో వాహనాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ధాన్యం రవాణాకు వాహనాలు అందుబాటులో ఉండటం లేదన్నారు. ఆర్‌బికెల్లో తేమశాతం నమోదు చేసినప్పుడు రైతులకు సమాచారం వెళ్లేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, ఆర్‌డిఓలు ఐ.కిషోర్ (బందరు), పద్మావతి (గుడివాడ), విజయకుమార్ (ఉయ్యూరు), పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఏ.శ్రీధర్, డిఎస్ఓ ఓ.వి. పార్వతి, డిసిఓ వి.వి.ఫణికుమార్, మార్కెటింగ్ ఎడి ఎల్.నిత్యానందం, జిల్లా వ్యవసాయశాఖాధికారి మనోహరరావు, పలువురు తహశీల్దార్లు పాల్గొన్నారు.

హస్త కళలకు ప్రోత్సాహం

స్టాల్స్ ఏర్పాటు చేశారన్నారు. నాబార్డు ఎపి ప్రాంతీయ కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్.గోపాల్ మాట్లాడుతూ నాబార్డ్ చేపడుతున్న ప్రదర్శన, ఇతర కార్యకలాపాల ఉద్దేశాలను వివరించారు. విజయవాడలోని ప్రీమియర్ మాల్‌లో కళాకారులు తమ ఉత్పత్తులను విక్రయిస్తున్న నాబార్డ్ స్టాల్-ఇన్-మాల్‌కు కూడా విశేష స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అప్కాబ్ పర్సన్ ఇన్చార్జి ఎం.ఝాన్సీరాణి, ఎపి హస్తకళల సంస్థ చైర్మపర్సన్ విజయలక్ష్మి, గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (జిడిసిసి) చైర్మన్ ఆర్.రామాంజనేయులు, ఎపి స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, నాబార్డ్ జనరల్ మేనేజర్ ఎన్.ఎస్.మూర్తి, హైదరాబాద్ డిజిఎం కె.వి.ఎస్.ప్రసాద్, విజయవాడ డిజిఎం ఎం.ఎస్.ఆర్. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

65 స్టాళ్లలో పలు ఉత్పత్తుల ఏర్పాటు

ఈ మేళాలో పొందూరు, వెంకటగిరి, మంగళగిరి, పోచంపల్లి, మహేశ్వరి (మధ్యప్రదేశ్), కలంకారి, కొండపల్లి, ఏటికొప్పాక, తిరుపతిలోని చెక్క బొమ్మలు, యూపీకి చెందిన గాజు ఉత్పత్తులు, లెదర్ తోలుబొమ్మలు, జూట్ బ్యాగులు వంటి ఉత్పత్తులను ప్రదర్శించే 65 స్టాళ్లను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణ నుండి ఆభరణాలు, అలంకార వస్తువులు, ఇతర ఉత్పత్తులు ఆకర్షణగా నిలుస్తున్నాయి.

కాగితాల్లోనే పర్యాటక ప్రాజెక్టులు

ప్రాంత భూములను గుర్తించాలని ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగానికి సూచించింది. ఈ నేపథ్యంలో మంగినపూడి, హంసలదీవి బీచ్‌ల సమీపంలో పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకుగాను భూములను కేటాయించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మంగినపూడి బీచ్‌కు సమీపంలో 20 ఎకరాలు, హంసలదీవి బీచ్‌కు సమీపంలో 20 ఎకరాల చొప్పున మొత్తం 40 ఎకరాల విస్తీర్ణంలో పర్యాటకులకు ఆహ్లాదకరమైన ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్య పద్ధతి (పిపిపి)లో వీటిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం భూ సేకరణ చేస్తోందనే చర్చ జరుగుతోంది. బీచ్‌ల అభివృద్ధికి నిధులు వెచ్చించే ప్రయివేటు సంస్థకు ఈ భూములను కేటాయిస్తారని తెలుస్తోంది.

పింఛను కానుక పంపిణీ

నోబుల్, డిఆర్డీఏ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ కొత్తగా 7,595 మంది పింఛన్‌దారులను అర్హులుగా గుర్తించి పెన్షన్ అందిస్తున్నామన్నారు. ప్లానింగ్‌బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎంఎల్ఏ మల్లాది విష్ణు మాట్లాడుతూ విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలు, గన్నవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్‌లో మొత్తం 85,964 మంది పెన్షన్‌దారులకు 24 కోట్ల 4 లక్షల 92 వేల 250 లబ్ది చేకూరనుందన్నారు. వీరిలో కొత్తగా 3061 మంది కొత్త పింఛన్‌దారులు ఉన్నారని తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో మొత్తం 35,378 మందికి 9 కోట్ల 77 లక్షల 73 వేల 750 వరకు లబ్ధి చేకూరుతుందన్నారు. వీరిలో కొత్తగా 1118 మంది ఉన్నారని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొత్తం 33,142 మందికి 9 కోట్ల 16 లక్షల 17 వేల లబ్ధి చేకూరనుందని తెలిపారు. వీరిలో కొత్తగా 957 మంది ఉన్నారని తెలిపారు. నందిగామ నియోజకవర్గంలో మొత్తం 41,169 మందికి 11 కోట్ల 35 లక్షల 70 వేల 250 రూపాయల లబ్ధి చేకూరుతుందన్నారు. వీరిలో కొత్తవారు 1156 మంది ఉన్నారని తెలిపారు. తిరువూరు నియోజకవర్గంలో 37,213 మందికి 10 కోట్ల 25 లక్షల 78 వేల రూపాయల లబ్ధి చేకూరుతుందని తెలిపారు. వీరిలో 1303 మంది కొత్త పింఛన్‌దారులు ఉన్నారని తెలిపారు. తొలుత లబ్ధిదారులు సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ కేకు కట్ చేసి తమ ఆనందం వ్యక్తం చేశారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జెసి అపరాజిత సింగ్ మాట్లాడుతూ కష్ణాజిల్లాలో ఇంతకు ముందు 1,97,208 మంది లబ్ధిదారులకు రూ.39.54 కోట్ల మేర పెన్షన్ అందిస్తుండగా, కొత్తగా ఈ ఏడాది జనవరి నుంచి మరో 8,622 మందికి పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ పెన్షన్ కానుక పోస్టర్లను విడుదల చేశారు.

పేద క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-నాగాయలంక

క్రీడారంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా నిలవాలంటే ప్రతిభ కలిగిన పేద క్రీడా కారులను ప్రభుత్వం



క్రీడాకారులను సత్కరిస్తున్న తలసిల స్వర్ణలత తదితరులు

ప్రోత్సహించాలని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత కోరారు. నాగాయలంక బోస్‌బొమ్మ సెంటర్లో జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్ రాష్ట్ర కేంద్రం భోపాల్ జరిగిన సింగిల్ పడవ పోటీల్లో ద్వితీయ స్థానంలో రజిత పతకం సాధించిన నాగాయలంకకు చెందిన నాగిడి గాయిత్రి అభినందన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా తలసిల స్వర్ణలత మాట్లాడుతూ పిల్లలు క్రీడా రంగంలో ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం వీరికి అన్ని సౌకర్యాలు కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నారు. తగిన పోషణ ఉంటే జాతీయస్థాయిలో కూడా మంచిపేరు తీసుకు వస్తారన్నారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి లకనం నాగాంజనేయులు మాట్లాడుతూ అగ్ని కుల క్షత్రియుల సామాజిక తరగతిలో ఒకే కుటుంబానికి చెందిన గాయత్రి, గౌతమి,భార్గవిలు క్రీడా రంగంలో ముందుకు రావడం అభినందనీయమన్నారు. నేతాజీ సుభాష్ యువజన సంఘం ఆధ్వర్యంలో బహుమతులు పొందిన క్రీడకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డిపాటి హమార్ చంద్, ఉప్పల ప్రసాద్, నాగిడి తాతారావు, మేడా కృష్ణ నాగేశ్వరరావు, తలశిల లీలామనోహర్, నాగిడి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

పురుషుల బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక ఎస్సార్ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జవహర్‌లాల్ టెక్నాలజికల్ యూనివర్శిటీ (కాకినాడ) వారు పురుషుల బ్యాడ్మింటన్ టీం ఎంపిక నందు కాకినాడ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి 35 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.ఎన్.ఆర్.విప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఈ ఎంపిక కార్యక్రమానికి సెలక్షన్స్ కమిటీ మెంబర్స్‌గా సింగరాజు, మురళి, రాష్ట్ర బాల్ బెంటన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.చెన్నకేశవ, పిడిఎస్సి హెచ్ ఇంజనీరింగ్ కళాశాల మచిలీపట్నం వారు టీము ని ఎంపిక చేశారు. ఈ ఎంపిక కాబడిన



ఎంపికైన క్రీడాకారులతో కళాశాల యాజమాన్యం

క్రీడాకారులు జె.బాలాజీ, ఎం డి ఆర్ సి ప్రకాశం, జి.అనిల్, ఎస్ ఐ టి ఎం విశాఖపట్నం, ఏ సాయిరాం ఎస్ ఆర్ కె విజయవాడ, కే రాజేష్, ఎం జావిద్, ఎస్ ఆర్ జి ఈ సి గుడ్లవల్లేరు, ఏ చైతన్య ఎంఈజిఆర్ విజయనగరం, షేక్ షఉమేకర్ సిఐజెటి గుంటూరు, టి సంతోష్ పేస్ ఒంగోలు, ఎం శశాంక్ జీవీపీ విశాఖపట్నం, టి కిషోర్ వి ఐ ఈ టి విశాఖపట్నం, స్టాండ్ బైలుగా ఏ హేమంత్, షేక్ కాజా, మేయునుద్దీన్, ఎం బి ఆర్ మైలవరం, ఎం లోకేష్ ఎం ఐ టి ఎ ఎం టెక్కలి ఉన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎస్ ఆర్ సి హెచ్ శాస్త్రి, డైరెక్టర్ డాక్టర్ బి.అరుణ్ కుమార్, అడ్వైజర్ టు మేనేజ్మెంట్ డాక్టర్ పి రవీంద్రబాబు, ఫిజికల్ వ్యాయామ అధ్యాపకులు ఎం.శివశంకర్, జె.వెంకటేష్, డి.పూజిత, వివిధ శాఖాధిపతులు పాల్గొన్నారు. ఎంపికైన టీము ఈనెల 13 నుండి 17 వరకు మంగుళూరు యూనివర్శిటీలో జరిగే అంతర విశ్వ విద్యాలయ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

గ్రామీణ యువతకు ఉద్యోగాలు : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గ్రామీణ యువత ప్రతిభకు అనుగుణంగా వివిధ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించి వారి ఆర్థిక పురోభివృద్ధికి చేయూత అందిస్తున్నామని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ తెలిపారు. విజయవాడకు చెందిన స్మార్ట్ టెక్స్ కంపెనీ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గంలో ఎంపిక చేసిన



నియామక పత్రాలను అందజేస్తున్న ఎంఎల్ఎ వంశీమోహన్

పలువురు యువకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. వారిలో 12 మందికి బై జ్యూస్ సంస్థలో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలను మంగళవారం అందజేసినట్లు వివరించారు. ఈ సంస్థలో పనిచేయడం ద్వారా ఒక్కొక్కరికి ఏడాదికి రూ.7.5 లక్షలు ప్యాకేజీలో వేతనంగా వస్తుందన్నారు. ఇంకా మరికొన్ని ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువకుల్లో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానిని వెలికి తీయడం ద్వారా మంచి కంపెనీల్లో ఉద్యోగం పొందడానికి వీలుంటుందని వంశీ తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగాలు పొందిన వారు బెంగుళూర్, కర్నూలు, హైదరాబాద్ వంటి నగరాల్లో పనిచేస్తారన్నారు. తమకు ఉద్యోగాలు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే వంశీకి యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ టెక్స్ సీఈవో దివ్య పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు అప్పగిస్తాం : పేర్ని

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బందరు మండలంలో ధాన్యం కొనుగోలును సమీక్షించిన ఎమ్మెల్యే మంగళవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో బందరు మండలం ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందితో ఎమ్మెల్యే పేర్ని దాని సమావేశమై ధాన్యం కొనుగోలులో రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. బందరు మండలంలో 23 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని,



సొసైటీలు ధాన్యం కొనుకోలు వల్ల లాభాల మీదే దృష్టి ఉంచడం సరి కాదని, రైతుల ఇబ్బందులు కూడా పరిష్కరించాలని హితవు పలికారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీలు సరిగా నిర్వహించకపోతే మహిళా సంఘాలకు అప్పగించడం జరుగుతుందన్నారు. ధాన్యం తూకంలో తేడాలు, రవాణా సమస్యలు, గోనె సంచుల కొరత తదితర సమస్యలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, తప్పనిసరిగా మిల్లువద్ద ఉండి విధులు సరిగా నిర్వర్తించేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో బందరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇన్ఛార్జిలు, కస్టోడియన్ అధికారులు, సివిల్ సప్లయ్స్ జిల్లా మేనేజర్ శ్రీధర్, తహసీల్దార్ డి. సునీల్ బాబు, సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మూడో వార్డులో ఇటీవల ఒక ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైంది. విజయ్ కుటుంబీకులు నిరాశలై కట్టుబట్టలతో మిగిలారు. ఆ కుటుంబీకులకు అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు, వైసిపి క్రిస్టియన్ మైనార్టీ నాయకులు బిషప్ రెవరెండ్ డాక్టర్ జాన్ బెన్ని లింగం ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జాన్ మాస్క్ సహకారంతో



రాష్ట్ర అధ్యక్షులు నవీన్ చేతుల మీదగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ నెల 18న విజయవాడలో భారీ సభను ఏర్పాటు చేశామని జాన్ బెన్నీలింగం తెలిపారు. ఆ సభలో ఈ కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవడానికి కొంత ఆర్థిక సహాయం కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల జయరాజు, గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు వి.రాజారావు, లింగం శేఖర్‌బాబు, కె.జయరాజు, జాన్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.



సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినులు

సంస్కృతికి ప్రతీకలు పండుగులు

సంక్రాంతి సంబరాల్లో సినీ నటుడు ప్రభాస్ శ్రీను

ప్రజాశక్తి-ఉయ్యూరు

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు పండుగలని సినీ నటుడు ప్రభాస్ శ్రీను అన్నారు. ఉయ్యూరు మండలం కలవపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రభాస్ శ్రీను ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. నూతన సంవత్సరంలో పంటలు ఇంటికి చేరి రైతులు ఆనందంతో సంక్రాంతి జరుపుకుంటారన్నారు. ఈసందర్భంగా సంక్రాంతి పండుగ విశిష్టత తెలియచేసేలా భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, పందెపుటెద్దుల బండలాగుడు పోటీలు, కోడి పందేలు, గొర్రె పొటేళ్ల పందేలు అందరిని హుషారెత్తించాయి. విద్యార్థుల నృత్యాలు సందడి చేశాయి. విద్యతోపాటు పండుగల విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కళాశాల డైరెక్టర్ సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ వంశీ తెలిపారు.



సినీనటుడు గెటప్‌శ్రీను సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధి బృందం

శ్యామ్‌కిశోర్‌నాయుడు చేయూత

ప్రజాశక్తి-చల్లపల్లి

రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని అవనిగడ్డకు చెందిన శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న శ్యామ్‌కిశోర్ నాయుడు

కన్వీనర్ తోట కిషోర్ నాయుడు అన్నారు. చల్లపల్లి నారాయణరావు నగర్‌కు చెందిన నిరుపేద బైక్ మెకానిక్ మహమ్మద్ గౌస్ ఇటీవల కృష్ణానది కరకట్టపై విజయవాడ రోడ్డులో బైక్ ప్రమాదానికి గురై కాలును కోల్పోయాడు. విషయాన్ని చల్లపల్లి టూవీలర్ మెకానికల్ అసోసియేషన్ సభ్యులు ద్వారా తెలుసుకున్న ఆయన మంగళవారం సాయంత్రం మహమ్మద్ గౌస్ కు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కొల్లూరి ప్రేమ్ చంద్, ఉపాధ్యక్షులు జంపాన దాస్, ట్రెజరర్ ఉస్మాన్ షరీఫ్, పెద్దలు అన్వర్ బాషు, హఫీస్ మేస్త్రి, రబ్బాని, జాబిర్, సురేష్, మెకానిక్‌లు, సంఘ నాయకులు పాల్గొన్నారు

చలికోట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు

శిరీషా మానసిక వికలాంగ బాలల పునరావాస కేంద్రంలో హాస్టల్ విద్యార్థులకు తేజా మొబైల్స్ అధినేత నేరెళ్ల వేణు ఆధ్వర్యంలో మంగళవారం చలికోట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న పరిస్థితుల్లో విద్యార్థులకు కోట్లు పంపిణీ చేయడం



ద్వారా చేతనైన సాయం చేసినట్లవుతుందని జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వెంట్రప్రగడ వీరాంజనేయులు అన్నారు. జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు ఎన్.తేజా, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పువ్వాడ కృష్ణమోహన్, కొల్లిపర కష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ


ప్రజాశక్తి-వన్‌టౌన్: అమరావతి బాలోత్సవం 5వ పిల్లల పండగ ఈ నెల 29, 30, 31 తేదీల్లో విజయవాడ కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నిర్వహించనున్నట్లు అమరావతి బాలోత్సవం అధ్యక్షులు ఎస్.పి.రామరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్.కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో బాలోత్సవం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రామరాజు మాట్లాడుతూ కరోనా అనంతరం ఈ సంవత్సరం జరిగే 5వ పిల్లల పండగలో 250 స్కూళ్ల నుండి 12 వేల మంది పిల్లలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. 100 మంది న్యాయనిర్ణేతలు, 80 మంది ఆర్గనైజర్లు, 150 మంది వలంటీర్స్, 50 మంది బాలోత్సవ కమిటీ సభ్యులు ఈ బాలోత్సవ నిర్వహణలో భాగస్వాములవుతున్నారని వివరించారు. వీరితో పాటుగా ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన మరో 100 మంది లెక్చరర్స్, సిబ్బంది బాలోత్సవానికి సహకారం అందిస్తారని తెలిపారు. కొండలరావు మాట్లాడుతూ ఇప్పటికే ఎన్‌టిఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల పరిధిలోని 630 స్కూళ్లకు ఆహ్వానం పంపినట్లు తెలిపారు. కెబిఎన కళాశాల ప్రిన్సిపాల్ వంగల నారాయణరావు, పివిపిఎస్ఐఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల ట్రెజరర్ కొత్తమాసు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువులతో పాటుగా ఆటలు, పాటలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో కూడా పట్టు సాధించాల్సి ఉందని, అందుకు బాలోత్సవాలు వేదికగా ఉండటం అభినందనీయమని అన్నారు. ఈ సంవత్సరం జరిగే బాలోత్సవంలో 41 అకడమిక్, 16 సాంస్కృతిక విభాగాలలో 57 రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి బాలోత్సవం ఉపాధ్యక్షులు గుమ్మా సాంబశివరావు, వెన్నా వల్లభరావు, కార్యదర్శి జ్యోత్స్న, పి.మురళీకృష్ణ, సాంబి రెడ్డి, పివిపిఎస్ఐఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మీనారాయణ, ట్రెజరర్ కొత్తమాసు వెంకటేశ్వరరావు, కెబిఎన్ కళాశాల సెక్రటరీ తూనుగుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వంగల నారాయణరావు, పారిశ్రామికవేత్త బాయన వెంకట్రావు, యువి రామరాజు తదితరులు పాల్గొన్నారు.


అమరావతి బాలోత్సవం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు



5 నుండి బెజవాడలో సిడ్బీ స్వావలంభన్ మేళా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మహిళలను మంచి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే కోవే (కాన్ఫడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా) ఎపి ఛాప్టర్, సిడ్బీ (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి విజయవాడలో సిడ్బీ స్వావలంభన్ మేళా నిర్వహించనున్నట్లు కోవే ఎపి ఛాప్టర్ ప్రెసిడెంట్ రాధిక, నేషనల్ జాయింట్ సెక్రటరీ అపర్ణ తెలిపారు. నగరంలోని కోవే ఛాప్టర్ కార్యాలయంలో మేళాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ మూడు రోజుల పాటు బెంజిసర్కిల్ వద్ద గల వేదిక కళ్యాణ మండపంలో ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. హస్త కళాకారులు, చేనేత ఉత్పత్తులు, జౌళి ఉత్పత్తులు, చిరు ధాన్యాలు, వివిధ రకాలైన వంటకాలు, గ్రామీణ, గిరిజన ఉత్పత్తులు ఈప్రదర్శనలో ఉంటాయని తెలిపారు. 5న ప్రారంభ సభ అనంతరం మహిళల కోసం 'బిజినెస్ ఐడియా కాంటెస్ట్', 6న వంటల పోటీలు, తంబోలా, డ్యాన్స్ పోటీలను, 7వ తేదీ ఉదయం ఫ్యాన్సీ డ్రెస్ షో చిన్నారుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవే ఎపి ఛాప్టర్ సెక్రటరీ విజయలక్ష్మి, సెక్రటరీ-2 మోహిని, ట్రెజరర్ శ్రావణి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు సత్యవతి పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: వార్తాప్రభ దినపత్రిక 2023 సంవత్సర కేలండర్‌ని విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్తా ప్రభ ఎడిటర్, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ తెలప్రోలు బాపనయ్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ట్యాబ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, 37వ డివిజన్ కార్పొరేటర్ మండెపూడి ఛటర్జీ పాల్గొనివిద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా


కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న రామ్మోహన్

ప్రజాశక్తి-విజయవాడ: నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే మొబైల్ కోర్టులో భాగంగా సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సర్కిల్-1కు సంబంధించిన శానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై 38 కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపరిచినారు. వీటిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులను, విచ్చలవిడిగా పశువులను రోడ్ల పైకి వదిలివేసే వ్యక్తులను, రోడ్ల పైన చెత్త వేసే వారికి న్యాయమూర్తి రూ.17,450 జరిమానాను విధించారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాలను అమలు చేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు ప్లాస్టిక్ అమ్మే షాపులను తనిఖీ చేసి అందరు విధిగా ప్లాస్టిక్ బ్యాన్ అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ -1 కె.టి.సుధాకర్, హెల్త్ ఆఫీసర్లు డా.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



48వ డివిజన్లో పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 48వ డివిజన్‌లో కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో 66 కొత్త పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఆదిలక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం జగనన్న కృషిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అత్తులూరి పెద్దబాబు, సూరిబాబు, చిచ్చా, ఐతా కిషోర్, రజిని, జానీ, వరలక్ష్మి, హరిభాస్కర్, వరలక్ష్మి, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమం నుండి ఎంఎల్ఎగా పోటీ చేస్తా : బుద్దా వెంకన్న

ప్రజాశక్తి-వన్‌టౌన్: రానున్న 2024 ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీచేస్తానని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. మంగళవారం వెంకన్న కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ సౌజన్యంతో పేదలకు చీరలు, ఇస్త్రీ పెట్టెలు, తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ చంద్రబాబుకు వచ్చే ప్రజాబలం చూసి, అలాగే లోకేష్ పాదయాత్రను ఆపడానికే జీఓ 1 ఇచ్చారని అన్నారు. మనుషులను పంపి తొక్కిసలాట సృష్టించారని విమర్శించారు. 2024లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశినేని శివనాథ్, నాగుల్ మీరా, మొహమ్మద్ ఫతాఉల్లా, బంకా నాగమణి, ఆదిత్య కిరణ్, పేరాబత్తుల రమణ, గుర్రం కొండ, నాగోతి రామారావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: నిరుపేదల ఆరోగ్యానికి సిఎం సహాయనిధి ద్వారా భరోసా కల్పిస్తోందని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 60 వ డివిజన్ వాంబేకాలనీకి చెందిన తొమ్మిది సంవత్సరాల సయ్యద్ రసూల్ పుట్టుకతోనే వినికిడి సమస్యతో బాధపడుతున్నారు. బాలుడి కుటుంబ ఆర్థిక దుస్థితిని ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా రూ.5.30 లక్షల విలువైన ఎల్ఓసి మంజూరు చేయడం జరిగింది. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో ఎల్ఓసి పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందుబాటులోకి తేవాలనే కతనిశ్చయంతో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు.

మహిళలు, దళిత, బడుగు, అణగారిన వర్గాల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 29వ డివిజన్ 209 వ వార్డు సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వైసిపి డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, అధికారులతో కలిసి మధురానగర్ నేతాజీ రోడ్డు, కొబ్బరి తోటలో ఎమ్మెల్యే విస్తతంగా పర్యటించారు. పలువురు అర్జీదారులకు మంజూరైన ఆరోగ్యశ్రీ, పింఛన్ కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, జోనల్ కమిషనర్ జి.సుజనా, నాయకులు ఎస్.కె.బాబు, కోలా రమేష్, కంభం కొండలరావు, సముద్రపు గోవింద్, చీమల గోవింద్, అక్బర్, శనగశెట్టి హరిబాబు, గుండె సుందర్ పాల్, బెజ్జం రవి తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విష్ణు